రాగం :
తాళం :

రచన : డా॥ దాశరథి
సంగీతం : ఎస్. రాజారామ్
గానం : జి. వైదేహి

# 154. చిన్ని మల్లెపూవులో

ప॥ చిన్ని మల్లెపూవులో పున్నమి జాబిల్లిలో ॥2॥

ఎటుచూచిన నీ రూపే నటియించును స్వామి

నీవు లేని చోటేదీ నేలమీద లేదు ॥2॥

నీవుండని అణువేదీ నింగిన కనరాదు ॥చిన్ని॥

చ॥1 మనసులోని నిను చూడని మనుషులు ఉన్నారు ॥2॥

మరచి ఐన నిను వేడని నరులూ ఉన్నారు ॥చిన్ని॥

చ॥2 నీవు లేక నేను లేను నేను లేక నీవు లేవు

నీవు నేను ఒకటేయను నిజము తెలుసుకున్నాను ॥చిన్ని॥